క్లుప్తంగా

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిశీలన



ఆలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మద్దిరాల : కుక్కడం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ డీఈఈ కె.రాజేశ్వర్‌రావు, ఏఈఈ రాజయ్య, తపతే దామోదరచారిల బృందం గురువారం పరిశీలించారు. దేవాలయంలో అభివృద్ధి పనుల కోసం ఆలయాన్ని సందర్శించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, సీనియర్ నాయకులు వేముగంటి సుధాకర్‌రావు, మాజీ సర్పంచ్ ముక్కాల వాసుదేవరెడ్డి, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, మద్దెల రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న గుంత పూడ్చివేత



రహదారిపై పూడ్చిన గుంత

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల 365 జాతీయ రహదారిలో వంగమర్తి–జాజిరెడ్డిగూడెం మధ్య మూసీ నది వంతెనపై పెద్ద గుంత ఏర్పడింది. ఈ నేపథ్యంలో మూసీ వంతెనపై ప్రమాదకరంగా గుంత అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో హైవే అధికారులు స్పందించారు. వంతెనపై ఏర్పడిన గుంతను సిమెంట్ కంకరతో పూడ్చించి మరమ్మతు చేయించారు. ఈ హైవేపై ఎక్కడ ఏ చిన్న సమస్య ఏర్పడినా పరిష్కరిస్తున్నట్లు డీఈఈ ధరావత్ బాలునాయక్ తెలిపారు.

అడుగుకో గుంత.. ప్రయాణికుల చింత!





కుడకుడలో సూర్యాపేట - దంతాలపల్లి రహదారిలో నడిరోడ్డుపై ఏర్పడిన గుంతలు

సూర్యాపేట నుంచి దంతాలపల్లికి వెళ్లే రోడ్డులో అడుగుకో గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త బస్టాండ్ నుంచి కుడకుడ వరకు నడి రోడ్డుపై మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రాత్రి వేళల్లో పలువురు ఈ గుంతల్లో పడి గాయాలైన సంఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి రోడ్డును వెంటనే మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సూర్యాపేట



ప్రయాణికులు గుర్తు పట్టేందుకు గుంతలో ఉంచిన పాత కూలర్

కళాశాల లేకపోవడంతో చదువుకు దూరం



మాట్లాడుతున్న గోపగాని రవికుమార్

భానుపురి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సంఘం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేవరకు ఏఐఎస్ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు. చాలామంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో చేరి ఫీజులు కట్టలేక ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నియోజకవర్గ స్థాయి నాయకులు చేతన్ కుమార్, ప్రవీణ్, సాయి, కిరణ్, రవి, ప్రశాంత్, రవీందర్, యశ్వంత్, శివ, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ బాక్సులు బహూకరణ

అర్వపల్లి : తిమ్మాపురం ఎస్సీకాలనీలోని ఫ్రీడం యూత్‌కు గ్రామ మాజీ సర్పంచ్ జీడి అంజయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం గురువారం సౌండ్ బాక్సులు, యాంప్లిఫైయర్ బహూకరించారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్, ఇతర వస్తువులు అందజేశారు. భిక్షంకు యూత్‌క్లబ్ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు.

టీజేఎస్ సభ్యత్వ నమోదు

చివ్వెంల : తెలంగాణ జన సమితి అభివృద్ధి కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధరావతు సుమన్ నాయక్ అన్నారు. గురువారం చివ్వెంల, లక్ష్మణ్ నాయక్‌తండా, వట్టిఖమ్మంపహాడ్, సేవాలాల్‌తండా, పులితండాలో పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముడావత్ మల్సూర్, బల్గూరి గోపి, బానోతు సైదా, లింగా పాల్గొన్నారు.

న్యాయ విచారణ జరిపించాలి

తుంగతుర్తి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలని సీపీయూఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విప్లవ ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఏకపక్షంగా పోలీసులు కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్ అని కట్టుకథ అల్లుతున్నారని ఆరోపించారు. ఆయనతో పాటు లింగయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

రెండేళ్ల క్రితం అర్వపల్లికి వచ్చిన ఏచూరి



మల్లు స్వరాజ్యం భవన్‌కు శంకుస్థాపన చేస్తున్న సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి(ఫైల్)

అర్వపల్లి : మల్లు స్వరాజ్యం భవన్‌కు తన చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం అదృష్టమని.. మళ్లీ ఈ భవనం ప్రారంభోత్సవానికి వస్తానని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడిన మాట నెరవేరకుండానే కన్నుమూశారు. 2022 సెప్టెంబర్ 17న అర్వపల్లిలో జరిగిన మల్లు స్వరాజ్యం స్మారక భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ఏచూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవన నిర్మాణం పూర్తయ్యాక ప్రారంభోత్సవానికి వస్తానని అన్నారు. ఆనాడు సీతారాం ఏచూరి మాట్లాడిన మాటలను ఇక్కడి సీపీఎం శ్రేణులు గురువారం గుర్తుచేసుకుంటూ తమ బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుతం మల్లు స్వరాజ్యం స్మారక భవనం నిర్మాణంలో ఉంది.

ఏచూరి మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

పెన్‌పహాడ్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గత 40 ఏళ్లుగా ఆయన దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించారని అన్నారు. ఆయన మృతికి ప్రతి గ్రామంలో సంతాప దినాలు పాటించాలని సూచించారు.

ఏచూరి మృతికి సంతాపం..

తిరుమలగిరి : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం సీపీఎంకు తీరని లోటని జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో మూల సత్తయ్య, కడారి లింగయ్య, మిర్యాల యాదయ్య, అబ్రహం, లక్ష్మి, సంకెపల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

నీతి, నిబద్ధత కలిగిన నేత ఏచూరి

అర్వపల్లి : నీతి, నిబద్ధత కలిగిన తొలితరం కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి అని సామాజిక తెలంగాణ జిల్లా నాయకుడు దడిపల్లి వెంకట్ అన్నారు. ఏచూరి చిత్రపటానికి గురువారం అర్వపల్లిలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పేద ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.

సంజీవరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



పసునూరులో దుబ్బాక సంజీవరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారం : సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ నాయకుడు, ప్రతిఘటన పోరాట యోధుడు దుబ్బాక సంజీవరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రతిఘటన పార్టీ జిల్లా నాయకుడు నల్లేడు మల్లారెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా పసునూర్ గ్రామ స్టేజీ సమీపంలోని ఆయన స్మారకస్థూపం వద్ద చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడారు. సంజీవరెడ్డి పోరాట స్ఫూర్తితో నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోరెండ్ల మల్సూర్, దొంతమల్ల రాములు, అరుణక్క, ఎనగందుల ముత్తయ్య, ఆవుల మల్లయ్య, సముద్రాల యాదగిరి, జలగం లక్ష్మయ్య, ఎస్‌కె.సైదులు, కొండ వెంకన్న పాల్గొన్నారు.

వరద బాధితులకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

సూర్యాపేటటౌన్ : అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రంగు ముత్యంరాజు ఆధ్వర్యంలో విజయవాడలోని వరద బాధితులకు గురువారం దుస్తులు, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తుల సహకారంతో విజయవాడలోని అజిత్ సింగ్ నగర్‌లో వరద ముంపు బాధితులకు సహాయం చేసినట్లు ముత్యంరాజు తెలిపారు. సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ కమిటీ సభ్యులు శంకరాచారి, గురునాథం, రాజశేఖర్, కొత్తగట్టు యాదగిరి, హరీష్, శశి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

అమరుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ



తుంగతుర్తి : కొత్తగూడెంలో బీఎన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగిన అమరుల త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం చిల్పకుంట్లలో నిర్వహించిన సంస్మరణ సభలో పాల్గొని అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, బొజ్జ శ్రీనివాస్, కూసు సైదులు, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, తొట్ల లింగయ్య, బాణాల వెంకట్‌రెడ్డి, బత్తుల తిరుమలేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తగూడెంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహానికి, మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, తాటి విజయమ్మ, పల్ల సుదర్శన్, ముత్తయ్య, మల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పరిష్కరించే వరకు పోరాడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున్‌రెడ్డి అన్నారు. గురువారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, కల్లెపల్లి భాస్కర్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు అందజేత

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కోటమర్తి అనిల్‌కుమార్ ఆ పాఠశాలకు రూ.25 వేల విలువ గల సీసీ కెమెరాలను బహూకరించారు. గురువారం సీసీ కెమెరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అనిల్‌కుమార్‌ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

చివ్వెంల : పరిస్థితులు అనుకూలిస్తే రిజర్వేషన్లు తీసేస్తామని అమెరికాలోని ప్రెస్‌క్లబ్‌లో చెప్పిన కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ మాటలను నిరసిస్తూ గురువారం సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ వద్ద బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి మాట్లాడారు. రిజర్వేషన్లపై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి కిషన్, ఎండీ అబీద్, సలిగంటి వీరేంద్ర, చల్లమల్ల నర్సింహ, మల్సూర్ గౌడ్, పత్తిపాటి విజయ్, సలిగంటి శ్రీనివాస్, వీరబాబు, పరిపూర్ణచారి, గోగుల రమేష్, మంగ్తానాయక్, కందుల రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

ఊరూరా కొనసాగుతున్న గణేశుడి నవరాత్రోత్సవాలు



సూర్యాపేటలోని వీటీ కాలనీలో పూజలో పాల్గొన్న మహిళలు



పెన్‌పహాడ్ : అనాజిపురంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సంకినేని



సూర్యాపేట : 43వ వార్డులో పూజల్లో పాల్గొన్న పటేల్ రమేష్‌రెడ్డి

చివ్వెంల : ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు గుండగాని జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనుములపూరి రామక్రిష్ణ, ఎడ్ల సోమమ్మ, కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, ఎండీ అబీద్, పల్స మల్సూర్ గౌడ్, తంతేనపల్లి మహేష్, గుండగాని సతీష్, బూరసాయి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం వర్ధమానుకోట గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, నాయకులు ఎల్మకంటి సోమన్న, ఎర్ర యాదగిరి, పానుగంటి నర్సింహారెడ్డి, బండగొర్ల జనార్దన్, బయ్యం వెంకన్న, ఈదుల రమేష్‌చంద్ర, సుంకరి జనార్దన్, బైరబోయిన మహరాజ్ పాల్గొన్నారు.



అర్వపల్లిలోని తుంగతుర్తి రోడ్డులో గణేష్ నిమజ్జన శోభాయాత్ర



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో అడ్డా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

సూర్యాపేట : పట్టణంలోని విద్యానగర్‌లో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద గురువారం నిర్వహించిన కుంకుమ పూజలో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌లు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 43వ వార్డు కౌన్సిలర్ నామ అరుణప్రవీణ్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తుంగతుర్తి : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద భక్తులు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, సుధాకర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అనాజిపురం గ్రామంలోని హనుమాన్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్ను రమణారెడ్డి, కర్నాటి కిషన్, ఎండీ అబీద్, సలిగంటి వీరేంద్ర, లింగయ్య, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో కృష్ణకాలనీ శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో పసుల నాగరాజు 600మందికి అన్నదానం చేశారు. ఇదే గ్రామంలో అడ్డా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద చింతల అచ్చయ్య జ్ఞాపకార్థం కుటుంబీకులు 700మందికి అన్నదానం చేశారు.



నాగారం : వర్ధమానుకోటలో అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్



చివ్వెంల : సూర్యాపేటలో అన్నదానంలో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వరరావు



తుంగతుర్తిలోని మెయిన్‌రోడ్డుపై అన్నదానం చేస్తున్న భక్తులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రేఖ



మద్దిరాల : కుక్కడంలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



సూర్యాపేట : 45వ వార్డులో కుంకుమ పూజలో పాల్గొన్న కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



నూతనకల్‌లో పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లి : శివపుత్రయూత్ ఆధ్వర్యంలో..

సంక్షిప్త సమాచారం

ఉపాధ్యాయులకు శిక్షణ

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులకు యూ డైస్‌పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో ఎంఈఓ ఐ.శాంతయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి దామెర శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.అశోక్‌రెడ్డి, జి.అశోక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలరాజు పాల్గొన్నారు.

గోదావరి జలాలు విడుదల చేయాలి

తిరుమలగిరి : ఎస్సారెస్పీ కాల్వ ద్వారా గోదావరి జలాలు విడుదల చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. గురువారం వెలిశాలలంలోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడారి లింగయ్య, మూల సత్తయ్య, మిర్యాల యాదయ్య, నగేష్, శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వొద్దు

మద్దిరాల : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నాగెల్లి రామనర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. అనంతరం సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు మాదాసు యాదగిరి, మరికంటి ఉపేందర్, బర్పటి శ్రీను, ఉప్పలయ్య, మాదసు రమేష్, కళింగం, గోరెంట్ల ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు ఓటరు జాబితా ప్రదర్శన

నాగారం/పెన్‌పహాడ్/చివ్వెంల : వార్డుల వారీగా విభజించిన ఓటర్ల జాబితాను శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు మండలాల అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజలు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తెలపాలని సూచించారు.